# నన్ను దోచుకుందువటే!

## - సూర్యప్రసాదరావు

''ఆనందం! ఏమయిందో చెప్పరా.. నిరాశా నిస్పృహలతో వైవాహిక జీవితం ప్రారంభం కాకూడదు. అందులోనూ.. ఆ అమ్మాయిని మొదటి చూపులోనే ప్రేమించి పెళ్ళి చేసుకున్నావుగదరా! డిగ్రీ చదువుకున్న పిల్ల.. అనుకూలవతి అనిపించే పిల్ల!''

ఆనందరావు కస్సుమన్నాడు.

''అన్నీ.. 'అనిపించే' పిల్లేరా! అందుకనే ఆశపడి పెళ్ళి చేసుకున్నాను. నిరాశపరచింది. ఈ యవ్వ నాన్ని అడవి కాసిన వెన్నెల చేసేసింది.''

''ఇంతకూ ఏమయిందో చెప్పరా! నాకున్న కొద్దిపాటి వైవాహిక జీవితానుభవం పరిష్కారాన్ని సూచిస్తుందేమో!''

''నీకు కాకపోతే ఇంకెవరికి చెప్పగలనురా? చెబితే.. నీకే చెప్పాలి.''

ఆనందరావు ట్రాన్స్‌లోకి వెళ్ళిపోయాడు.

''పెళ్ళిపందిట వేసిన మూడు ముళ్ళతో మూగ భావాలకు రాగమొస్తుందనుకున్నాను. మూయబోయే తలుపులు రసజగత్తుల రమ్యగానాలకు తలుపులు తీస్తాయనుకున్నాను. పాన్పుపై పరచిన వేయి మల్లెల పిలుపుతో అంతరంగంలో అందాల తొలకరి ఆరంభమౌతుందనుకున్నాను. కానీ.. సున్నితంగా.. ఆమెను అందుకోబోతే..

''నన్ను తాకకండి!'' ఆమె మొదటిమాట.

''లావణ్యా! నీకిష్టంలేదా..'' సాధ్యమైనంత మృదువుగా అడిగాను.

''ప్లీజ్! నన్నీ రాత్రికి వదిలిపెట్టండి.'' ఆమె రెండవ మాట.

ఆరోజు ఉదయందాకా తానెవరో.. ఆమె ఎవరో! తన జీవితంలోకి అడుగుబెట్టిన తన కలల కళ్యాణి. విరబూస్తుందనుకున్న వసంతం.. ఇలా గ్రీష్మాన్ని ప్రదర్శిస్తుంటే.. ఉండబట్టలేక అడిగేశా–

''నేనంటే ఇష్టం ఉందా.. లేదా?''

ఆమె మౌనంగా ఉండిపోయింది.

''పోనీ.. ఎవరినైనా ప్రేమించావా?''

దానికీ ఆమె నుండి సమాధానం రాలేదు.

''ప్లీజ్! నన్నేమీ అడగకండి. నన్ను విసిగించకండి.''

అలంకరణలన్నీ ఒకదాని తరువాత మరొకటి తొలగించింది. పూలజడ ఓ మూలకు విసిరేసింది. మంచంపై పడుకుంది. ఆవులించింది. నిద్రాదేవి ఒడిలోకి జారిపోయింది.

''అంతేరా! నేనూ దిండుతోటి బాల్కనీలోకి వచ్చేశాను.'' ఆనందరావు ముగించాడు.

అసలే భావుకుడు.. మధురాతి మధురంగా ఊహించుకున్న తొలిరేయి ఊహలు తలక్రిందులైతే ఎలా వుంటుందో వసంతరావు ఊహించగలిగాడు.

''తెల్లవారు ఝామున ముహూర్తం! గౌరీదేవి పూజ. నాగవల్లి.. సదస్యం.. హోమం.. చెల్లాయి బాగా అలసిపోయిందేమో.. మానసికంగానూ, శారీరకంగానూ.

వసంతరావు అడిగాడు, ''మరి రెండో రాత్రయినా.. ఆమెను అర్థం చేసుకునే ప్రవర్తించావా?''

''ఎంతో జాగ్రత్తగా వ్యవహరించానురా! మనసు గాయపడనట్టే ప్రవర్తించా. ఆమె వ్యక్తిగత వివరాలు రాబట్టుకోవడంతో కాలక్షేపం చేశా. ఆమె ఆవులించి నిద్రకు ఉపక్రమించబోయేసరికి.. రెండో రాత్రి కూడా వృథాగా పోతుందనే ఊహ కలిగేసరికి..'' ఆనందరావు ఆగాడు.

''ఊహ కలిగేసరికి.. ఏం చేశావురా!'' వసంతరావు ఆందోళనపడ్డాడు.

''ఆర్తిగా.. బలవంతంగా ఆమెను హృదయానికి హత్తుకున్నాను అంతే! ఆమె తోక త్రొక్కిన త్రాచులా అయిపోయింది. తేళ్ళూ.. జెర్రులూ ఒంటి నిండా ప్రాకినట్టు ఫీలయింది. నన్ను బలవంతంగా వెనక్కి నెట్టివేసింది.

''ఛీ! ఏమిటీ మోటు సరసం! మనిషికీ, పశువుకూ తేడా వుండాలి. ఒక్కసారి చెబితే బుద్ధివుండాలి. మంచి మనిషికో మాట! నా ఒంటిమీద చేతులు వేయకండి. నన్ను బలవంతపెట్టకండి.. ప్లీజ్! నన్నేమీ చేయకండి. ఆమె హిస్టీరిక్‌గా అరుస్తోంది. ఎర్రబడ్డ కళ్ళు.. అదిరిపోతున్న ముక్కుపుటాలు..వణికిపోతున్న శరీరం.

మంచందిగి గది మూలకు వెళ్ళిపోయింది. కోపం క్రమేపీ ఏడుపులోకి మారిపోయింది.

నేను నిశ్చేష్టుడినైపోయా. ఏమీ చేయలేని పరిస్థితి! ఏమీ తోచని స్థితి!!

ఏడ్చి.. ఏడ్చి.. సొమ్మసిల్లి ఆమె అలానే నేలపై పరుండిపోయింది. ఆ రాత్రీ నాపాలిట శివరాత్రే! ఎప్పుడు నిద్రపట్టిందో.. ఏమో.. ఉదయం తొమ్మిదింటికి లావణ్య లేపితేనేగాని మెలకువ రాలేదు'' ఆనందరావు ముగించాడు.

''పగలంతా ఎలాగడిపేవాడివిరా?''

''ఏముందీ! ఆమె వంటింట్లో.. నేను డ్రాయింగ్ రూంలోనో.. బెడ్‌రూంలోనో– బలాదూర్‌గా వీధులన్నీ తిరిగేవాడిని. మధ్యాహ్నం భోజనం కాగానే నిద్రపోయేవాడిని. సాయంత్రం.. టిఫిన్. మళ్ళీ ఈవెనింగ్ వాక్.'' ఆనందరావు దినచర్య చెప్పాడు.

''బావుందిరా! చాలా బావుంది! చెల్లాయి దగ్గరకు రావద్దని అందికానీ.. జీవితంలోంచి వెళ్ళిపొమ్మనలేదుగదరా! ఆమెకు నీ జీవితం తెలియదు. నీ భావుకత అంతకన్నా తెలియదు. నీకు ఆమె జీవితం తెలియదు.. ఆమె అభిరుచులూ తెలియవు. మరి.. మూడో రాత్రి సంగతి ఏమిటిరా?'' అనుమానంగానే వసంతరావు అడిగాడు.

''ఇంక మూడో రాత్రి ఏముంటుందిరా? ఆమెను పట్టించుకోకుండా చీకటిలోనే పడుకున్నా. ఆమె వచ్చింది. చాప, దిండు తీసుకుంది. నేలపై పరచుకొంది. ఆవులించింది.. నిద్రపోయింది. అంతే!'' ఆనందరావు నిర్లిప్తంగా అనేశాడు.

''చెల్లాయి ఇప్పుడెక్కడ వుందిరా?'' వసంతరావు హఠాత్తుగా ప్రశ్నించాడు.

''ఉదయాన్నే వచ్చాంగదా? బహుశః బెడ్ రూంలో నిద్రపోతూ వుంటుంది.''

వసంతరావు ఆలోచిస్తూనే అన్నాడు.

''పెళ్ళయ్యేవరకు ఆమె పుస్తకాల పురుగు. కాలేజీ.. ఇల్లు తప్పితే మరో ధ్యాసలేని పిల్ల. నువ్వు ఎప్పుడు అధికారికంగా తనపై, తన శరీరంపై పెత్తనం చేస్తావేమోనని అనుమానం. అందుకని.. నిన్ను దూరంగా వుంచింది. పైగా.. శారీరకంగా.. మానసికంగా అలసిపోయేలా చేసిన వివాహ ప్రక్రియ.. వెనువెంటనే శోభనం.. ఆమెకు విశ్రాంతి అవసరమనిపించేలా చేశాయి. అన్నట్లు.. ఆనందం! ఆమె టి.వి.గానీ, సినిమాలుగానీ విపరీతంగా చూస్తుందా.''

''ఆమె టి.వి. ముందు కూర్చోగా మూడు రోజుల్లో ఒక్కసారిగూడా చూడలేదురా. సినిమా అయితే ఏ ఆరునెలలకో, సంవత్సరానికో ఒకటి! అదీ.. భక్తిపరమైన సినిమాలే. అసభ్యతకు తావులేని సినిమా అయివుండాలంట''


ఆనందరావు సమాధానం చెప్పాడు.

''నీ సమస్యకు పరిష్కారం అర్థమైందిరా ఆనందం.'' వసంతరావు సంతోషంగా అన్నాడు.

''ఆమెలో శృంగారమంటే అశ్లీలమనే అనుభూతి ఏర్పడింది. పైపెచ్చు.. సినిమాల్లోనూ.. టి.వీలోనూ కనిపించే అసభ్య దృశ్య పరంపరలు ఆమెకు ఏవగింపు కలిగించి ఉంటాయి. ఆ అసభ్య దృశ్యాలే ఆమెకళ్ళ ముందు కదులుతూ వుంటాయి. అందుకనే టి.వి. చూడదు. సినిమా చూడదు. పైపెచ్చు ఆమె పెరిగిన వాతావరణం.. ఆ పరిసరాలు ఆమెను చొరవ చేయనీయవు. ఇక ఈ ప్రదేశమూ.. నీకు పాత, ఆమెకు క్రొత్త. మూడు రాత్రుళ్ళ నుండి పాతబడిన నువ్వు తప్పితే మిగిలినవారంతా క్రొత్త. అందుకే.. ఈ క్రొత్తలోనే ఆమెను దారికి తెచ్చుకోవాలి. ఆమెకోసమే నీవనే భావన రావాలి. ముందు మానసికంగా ఆమెకు దగ్గరకా. నీ భావుకతలోకి పట్టుకెళ్ళు. సాయంత్రం సరదాగా షికారుకు తీసుకెళ్ళు. అదీ రీక్షాలోనే సుమా! ఈక్షణం నుండి ఆమెను క్షణం వదలిపెట్టకు. ఆమె తోడిదే లోకం అనిపించు. ఆఖరికి నేను వచ్చినా ఇంటర్వ్యూలివ్వకు. అన్నట్లు.. మీ ఇంట్లో టి.వి. ఉందా.. అన్ని ఛానల్స్ వస్తున్నాయా?''

''టి.వి. ఉందిరా! ఎప్పుడూ హాల్లో దాని ముందు నా తమ్ముడో, చెల్లాయో ఒకరికొకరు పోటీపడుతూ ఛానెల్ తరువాత ఛానెల్ మార్చి చూస్తుంటారు. మిగిలిన టైములో అమ్మా, నాన్నా ఉండనే వున్నారు'' ఆనందరావు సమాధానం చెప్పాడు.

''అయితే.. ఓపనిచేయి. నాదగ్గర పోర్టబుల్ కలర్ టి.వి. నీరూంలో పెట్టించుకో. చెల్లాయికి ఏకాంతంగా ఈనాడు సరాగాలు చూపించు. జెమినీ పాటలు చూపించు. సిటీ ఛానెల్ గీతాలు చూపించు. 'మిడ్‌నైట్ మసాలా' ప్రత్యేకంగా చూపించు. ఏకాంతంలో చూడదగిన సీన్లన్నీ నీకాంత సన్నిధిలో చూడు. నీకాంత చూసేలా చూడు.





## వినలేను

పరంధామయ్య విపరీతంగా దగ్గుతుంటాడు. ఆయన భార్య అన్నపూర్ణమ్మ, అది వినలేక చిరాకుతో, "మీ దగ్గు వినలేకపోతున్నానండీ" అంది.

"ఇంతకన్నా గట్టిగా దగ్గలేనే" అన్నారు పరంధామయ్య.

## ఎక్స్‌ప్రెస్

హడావుడిగా పరంధామయ్య బస్‌స్టాండ్‌లో ఒక బస్సులో ఎక్కాడు.

"తాతగారు ఇది ఎక్స్‌ప్రెస్ అన్నిచోట్లా ఆగదు" అన్నాడు కండక్టరు.

"అన్నిచోట్లా ఆపక్కరలేదు. నేను చెప్పినచోట ఆపితే చాలు దిగిపోతాను" అన్నారు పరంధామయ్యగారు.

## ఇదీ పరిస్థితి

ఇద్దరు అడుక్కునేవారు మాట్లాడుకుంటున్నారు.

"ఇద్దరాడపిల్లలని పెళ్ళిళ్లు శయ్యడంతో ఇలా అయ్యాను" మొదటివాడు అన్నాడు.

"ఇద్దరాడవాళ్ళని పెళ్ళి చేసుకోవడంతో ఇదీ నా పరిస్థితి" అన్నాడు రెండోవాడు.

## మందులు

రోగి డాక్టర్‌తో- "డాక్టరుగారు మీరు వ్రాసిన అన్ని మందులు దొరికాయి. కానీ చీటీ వెనకాల రాసిన మందు దొరకలేదు" అన్నాడు.

డాక్టర్- "అదా.. నా బాల్‌పెన్ సరిగ్గా వ్రాస్తుందో లేదో అని గీసి చూశాను. అంతే." అన్నాడు.

- ఇ.ఎస్. మాధవన్ (వైజాగ్)

మనసు స్పందిస్తే తప్ప శరీరం శృంగారానికి సిద్ధం కాదు. శృంగారమంటే అశ్లీలం కాదనే భావన కలుగజేయి. నువ్వు చెప్పకు. తెలిసేలా దృశ్య శ్రవణ విధానం ద్వారా సాధించు. సినిమా, టి.వి. మీడియాలు చాలాపవర్‌ఫుల్ సాధనాలు. నేడు సినిమా పాటలన్నీ బట్టలున్న బ్లూఫిల్మ్‌ల చేష్టలే సుమా. క్రమంగా ఆమెలో స్పందన వస్తుంది. ఫ్రిజిడిటీ పోతుంది. అది ప్రకృతి సహజమనే భావన కలుగుతుంది. ఆమెను బలవంతం చేయకు. ఓ మంచి స్నేహితునిలా ప్రవర్తించు. సన్నిహితంగా సంచరించు. అప్పుడు ఆమె నీదారికి వస్తుంది."

"తప్పకుండా వస్తుందంటావా?" ఆనందరావు ఆశగా అడిగాడు.

"పిచ్చివాడా? యవ్వనపు చేష్టలు పదిమందిలో వికటంగా అనిపించినప్పటికీ.. ఏకాంతంలో.. మరో వ్యక్తి తోడున్న సమయంలో అవి మధురాతి మధురంగా అనిపిస్తాయి. అప్పుడు చదువు.. పరీక్షలు.. డిగ్రీల ధ్యాస వుండేది. ఇప్పుడంతా ఏకాంతమే. ఆ ఏకాంతాన్ని సద్వినియోగం చేసుకో. చేపపిల్లకు ఈత నేర్పనవసరంలేదు. యవ్వనానికీ శృంగారం వెన్నతో బెట్టిన విద్యే సుమా! ఆమె మనసు ముందు గెలుచుకో. అప్పుడు ఆటోమేటిక్‌గా ఆమె నీదవుతుంది. అందుకు మూడు రాత్రుళ్ళు పట్టవచ్చు. ముప్పై రాత్రులు పట్టవచ్చు. ఓపికగా నిరీక్షించు. ఆమెను స్పందించేలా చూడు. బెస్టాఫ్‌లక్" వసంతరావు తారక మంత్రం ఉపదేశించి వెళ్ళిపోయాడు.

ఆ సాయంత్రం ఆనందరావు అక్షరాలా వసంతరావు సలహా అమలుపరిచాడు. లావణ్యను టాపు వేసిన రిక్షాలో షికారుకు తీసుకువెళ్ళాడు. హోటల్‌లో కాలక్షేపం చేశాడు. చీకట్లు ముసురుకునే వరకూ చెరువుగట్టున గడిపాడు. ఎన్నో స్వీట్ నథింగ్స్ చెప్పాడు. తగిలీ తగలని స్పర్శల తపన అనుభవించాడు.

అప్పటికే బెడ్‌రూంలో పోర్టబుల్ టివి అమర్చబడింది. ఆమెతో కబుర్లు చెబుతూనే టివి ఆన్ చేశాడు. టి.వి. తెరమీద డ్యూయెట్లు తప్పితే.. ప్రేమ సన్నివేశాలు తప్పితే తప్పితే కనబడకుండా రిమోట్ కంట్రోల్‌తో జాగ్రత్త పడ్డాడు. స్టార్ ఛానల్ చూపిస్తూ.. మిడ్‌నైట్ మసాలా మొదలుకాగానే.. మంచానికి అటువైపు తిరిగి పడుకున్నాడు. "గుడ్‌నైట్ లావణ్యా" అంటూ!

టి.వి. ఆన్ చేసేవుంది. లావణ్యా చూస్తునే వుంది.

మరునాడు నిద్ర లేచిన దగ్గర నుండీ సాయంత్రం వరకూ ఆమె వెన్నంటే తిరిగాడు. తనతోబాటు టిఫిన్ చేయిస్తూ.. తనతో కలిపి భోజనం చేస్తూ.. గదిలో క్యారమ్స్ ఆడుతూనే, చెస్ ఆడుతూనో.. పేక ఆడుతూనో.. టి.వి చూస్తునో తన జీవిత విశేషాలు చెబుతూ.. ఆమె జీవితానుభవాలు తెలుసుకుంటూ.. మనసా, వాచా, కర్మణా.. ధర్మేచా.. అర్థేచా.. కామేచా.. ఆమెకు తోడుగా.. నీడగా సంచరిస్తూనే ఆమెతో డాబామీద ఏకాంతం కల్పించుకున్నాడు.

కొబ్బరాకుల సందుల్లోంచి దశమినాటి వెన్నెల ఆమె ముఖంతో దోబూచులాడుతుంటే చిరుగాలికి కదిలే ముంగురులు మరులు రేపుతుంటే.. సన్నజాజుల మాలకడుతున్న లావణ్యను మాటల మధ్యలోనే అడిగాడు.

"లావణ్యా! నిన్ను ముట్టుకోవచ్చా!"

లావణ్య పగలబడి నవ్వింది.

"పెళ్ళయిన దగ్గరనుండీ తాకుతూనే.. తగిలీ తగలనట్టు తగులుతూనే ఎంత నంగనాచిలా అడుగుతున్నారండీ.. నిన్ను ముట్టుకోవచ్చా అని."

ఆనందరావు హృదయం దూదిపింజెలా తేలికైపోయింది. అతనిలో ఒక చిలిపి ఊహ కదిలింది. చుట్టూ పరిసరాలు చూశాడు. తమనెవరూ గమనించరు. ఎవరూ పైకి రారు.

"లావణ్యా.. తాకుతున్నా.. తాకుతున్నా.."

ఆమె తల ఊపకముందే ఆమె చేయి అందుకున్నాడు. ఆ కుసుమకోమల పాణిని తమకంగా రెండు చేతుల మధ్య ఉంచుకొని పెదవులానించాడు.

లావణ్య ఒక్కసారి చిగురుటాకులా కంపించిపోయింది. పులకించిపోయింది. అతని సన్నని మీసకట్టు స్పర్శకు.

విడిపించుకుందామన్నా విడిపించుకోని బంధం.. వద్దనుకుంటూనే కావాలనుకునే అనుబంధం. అలా పెదవుల ద్వారా రవాణా అవుతుంటే లావణ్యా కూడా కాలం మరిచిపోయింది.

"అన్నయ్యా! నిన్నూ, వదినెనూ అమ్మ భోజనానికి రమ్మంటుంది" చెల్లెలి పిలుపుతో తేరుకున్న ఆనందరావుకంటే ముందే గబగబా లావణ్యా డాబా దిగిపోయింది.



రెండోరాత్రి ఆమెలో బిడియం పోయింది.

నవ్వుతూ.. నవ్విస్తూ.. తుళ్ళుతూ.. గలగల గోదావరిలా.. కిలకిలా కృష్ణవేణిలా ఆమె హావ భావ విన్యాసాలతో అలరిస్తుంటే.. కాలం గడిచిపో యింది.

రాత్రి ఒంటిగంటకుగాని.. టీ.వి. ఛానల్స్ ఎన్ని గుడ్‌నైట్ చెప్పిన తరువాతగాని ఆమె నిద్రపో లేదు.

మూడోరాత్రి గదిలోకి అడుగుపెట్టిన ఆనంద రావు ఆశ్చర్యపోయాడు. తొలిరేయి అలంకరణను మరిపించే.. ఆగది అలంకరణ అతన్ని తన్మయు డిని చేసింది.

ఆమె వచ్చేవరకూ టి.వి. సహధర్మచారిణిగా భావించి చూస్తున్నా.. కళ్ళు టి.వి. స్క్రీన్‌మీద.. మనసు లావణ్యమీద! ఆమె భావనా ప్రపంచంలో విహరిస్తున్న ఆనందరావుకు లోపలనుండి తలుపు గడియ వేయడం వినిపించింది.

''ఏమండోయ్! శ్రీవారూ!''

లావణ్య పిలుపుకు వెనుదిరిగిన ఆనందరావు నిశ్చేష్టుడయ్యాడు.

రతీదేవిని మరిపించే ముగ్ధమోహన సౌందర్యం. అంతకు మించిన అలంకరణ..

తెల్లని పాలనురుగు లాంటి చీరలో లావణ్య దివి నుండి దిగివచ్చిన అప్సరసలా వుంది. జడలో మల్లెలు.. ఫాలభాగాన కాంతులు చిందించే కుంకుమ బొట్టు.. మెడలో మంగళసూత్రాలు.. చేతులకు గలగల మనిపించే గాజులు.. అడుగు లకు లయబద్ధంగా ధ్వనించే మంజీరాలు.. కొద్ది అలంకరణతోనే కళ్ళను కట్టి పడవేసింది.

ఆమెలో ఆనందరావుకు కాళిదాసు శకుంతల కనిపించింది. కృష్ణశాస్త్రి ఊర్వశి కనిపించింది. విశ్వనాథవారి కిన్నెరసాని సాక్షాత్కరించింది. ఉమ ర్‌ఖయ్యాం సాకీ దర్శనమిచ్చింది.

ఆరోజు– ఆమెను లోపలకు నెట్టడానికి ముత్త యిదువులు లేరు. ఎకసక్కాలు ఆడడానికి స్నేహి తురాళ్ళు లేరు. తల బరువనిపించే పూలజడ లేదు. బరువైన అలంకరణ సామాగ్రి లేదు.

''ఏమిటి శ్రీవారూ! తినేసేటట్లు చూస్తున్నారు. ఇదుగోండి పాలు.. ఫిఫ్టీ.. ఫిఫ్టీ..'' లావణ్య పాల గ్లాసు అందించడంతో ఆనందరావు ఈలోకంలోకి వచ్చేశాడు.

ఆమెను దగ్గరకు తీసుకోవాలని.. లాలించా లని.. పాలించాలని.. క్షణకాలం అనిపించినా వసంతరావు హెచ్చరిక అతన్ని మళ్ళీ టి.వి.వైపు మళ్ళించింది.

సగం పాలు త్రాగిన గ్లాసు ఆమెకు అందించి క్రీగంట చూశాడు. అప్యాయంగా అందుకొని గ్లాసు ఖాళీ చేసేసింది.

క్షణాలు గడుస్తున్నాయి. ఏకాగ్రత టి.వి. మీద కుదరడంలేదు. ధ్యాసంతా ఆమె మీదే వుంది.

''అబ్బ! ఎప్పుడూ టి.వి.గొడవేనా..ఆఫ్ చేయండి'' ఆమె చేతులు తన భుజాలపై పడ డంతో ఆనందరావు ఆనందపడ్డాడు.

''మరి.. పాటలో..'' అర్థోక్తిలో ఆగిపోయాడు.

''నేను పాడతానుగా.. అంతగా కావాలంటే..''

అతని అభ్యర్థనకోసం ఆగకుండానే ఆమె హమ్మింగ్ అందుకుంది.

''జీవితమే సఫలమూ.. రాగ సుధాభరితమూ.. ప్రేమకథా మధురమూ..''

మంద్రంలో.. మంద్రంగా లావణ్య గొంతులో 'హాయి' ధ్వనిస్తుంటే ఆనందరావు తన చెవుల్ని తానే నమ్మలేకపోయాడు.

టి.వి. ఆఫ్ అయిపోయింది.

కలలో నడిచినట్లుగా లావణ్యతోబాటు ఆనంద రావు పందిరి మంచంవైపు నడిచాడు.

అయాచితంగా ఆమె దగ్గరకు చేరింది.

ఆమె తనువు అణువణువూ అతనికి దగ్గరౌ తుంటే.. ఆమె చేతివ్రేళ్ళు ఎప్పుడు లైటు ఆర్పివే శాయో తెలియదుగానీ.. ఆమె నునులేత తనువు మల్లెతీగలా తనను పెనవేసుకుంటుంటే అధర సందేశం అందిస్తుంటే.. అనిపించింది.. నిజంగా వసంతం వచ్చినట్లు!

తాను కోరుకున్న.. తాను తపించిపోయిన.. తాను తహతహ లాడిపోయిన అధరస్పర్శ, హృద యస్పర్శ తన ప్రయత్నం లేకుండా అందు తుంటే.. అప్రయత్నంగా ఆనందరావు రెండు చేతులూ ఆమె చుట్టూ బిగుసుకున్నాయి.

ఆనందరావు లేని సమయంలో లావణ్య అతని లైబ్రరీలో అతని భావ ప్రపంచాన్ని కళ్ళారా చూసిందనీ.. ఆమెను పెళ్ళిచూపుల్లో చూసిన దగ్గ రనుండీ.. పెళ్ళయ్యేవరకూ అతను అనుభవిం చిన.. ఊరేగిన.. మధురోహల పల్లకిలో ఆమె కూడా పయనించిందని తెలియదు.

అందుకే ఆమె అతన్ని దోచుకుందామని సమా యత్తమౌతుంటే.. ప్రక్కయింటి టేప్‌లోంచి మంద్రంగా ఘంటసాల గొంతు హాయిగా వినిపిస్తోంది..

''నన్ను దోచుకుం దువటే.. వన్నెల దొరసాని...''

★

## అంతరించిపోతున్న గొరిల్లాలు

ఆఫ్రికాలోని దట్టమైన అడవుల్లో గొరిల్లాలు ఎక్కువని మనకు తెలిసిందే. ప్రపంచంలో ఏ ప్రాంతంలోనూ లేనన్ని గొరిల్లాలు అక్కడ వుంటాయి. అయితే ఇటీవల కాలంలో మధ్య ఆఫ్రికాలోని ప్రజలు గొరిల్లాలను చంపి వాటితో వ్యాపారం చేయడంతో గొరిల్లాల సంఖ్య తగ్గిపోయిందిట పూర్తిగా. దాదాపు ఆరువందల గొరిల్లాలు వుండే ఈ ప్రాంతంలో ఇప్పుడు కనీసం వంద కూడా లేవుట. అడవు లను ఆక్రమించుకుని అక్రమంగా ధనం సంపా దించాలనే ఆలోచనల్లో వున్న ఉగాండా ప్రజలు మాత్రం దీన్ని అరికట్టాలని ప్రభుత్వాలను కోరుతున్నారట. ప్రజలు వీటిని వేటాడ్డం వల్లనే వాటి సంఖ్య తగ్గిందని, ఇది అన్యాయ మని ఉగాండా ప్రజల అభిప్రాయం. మరి ప్రభుత్వం ఏం చర్య తీసుకుంటుందో వేచి చూడాలి.

\- విరాజి

## అగ్గిపుల్లల పార్లమెంట్

ఉత్తరప్రదేశ్‌లో ఉన్న అమ్రోహాలోగల డాక్టర్ అనీస్ అహమ్మద్ తన ప్రతిభతో 70 వేల అగ్గి పుల్లలు ఉపయోగించి, పార్లమెంటు భవనం నమూనాను రూపొందించారు. 75 సెం.మీ ఎత్తుగల భవనం అది. అందులో ఉన్న ప్రతీ చాంబర్‌లో ఒక దీపాన్ని ఏర్పాటుచేశాడు. ఆడియో క్యాసెట్ టేపుతో జాతీయ పతాకను తయారుచేసి, భవనం పైన ఏర్పాటు చేశాడు!

\- కొడిమెల

